# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 20 మార్చి, 2024 | పేజీలు : 06


## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ రమేష్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష తీరును పరిశీలించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరైన వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

### 4100 లీటర్ల బెల్లం పానకం, 40 లీటర్ల గుడుంబా స్వాధీనం

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలో గుడుంబా స్థావరాలను మంగళవారం వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మారుమూల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేయగా మారుమూల కాలనీకి చెందిన ఆరుగురు వ్యక్తులు తెల్లం హరీష్, చింత సమ్మయ్య, తాటి సుక్రం, నక్క చంద్రశేఖర్, తెల్లం లక్ష్మయ్య, కురుసం శ్రీను అను వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకోగా 40 లీటర్ల గుడుంబా క్యాన్‌ను స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి సమాచారం మేరకు 50 లీటర్ల డ్రమ్ములు 42, 100 లీటర్ల డ్రమ్ములు 20, మొత్తం 62 డ్రమ్ముల నిండా బెల్లం పాకం 4100 లీటర్ల బెల్లం పానకం కనిపించడంతో పట్టుబడ్డ ఆరుగురుని ప్రశ్నించగా కొంత భాగం మాది కొంత భాగం పారిపోయిన



వాళ్ళదని చెప్పడంతో ఆ డ్రమ్ములను అదే గ్రామానికి చెందిన యువత సహకారంతో అట్టి బెల్లం పానకం పారబోసి అట్టి డ్రమ్ములను గుడుంబా తయారీకి సంబంధించిన సామాన్లు ధ్వంసం చేసినట్లు తెలిపారు. పట్టుబడ్డ నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేశామని అన్నారు. అలాగే మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన, బయట నుండి తెచ్చి అమ్మడం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా గురించి సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని గ్రామ యువతకు తెలిపారు.



## చిన్న కాళేశ్వరం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** చిన్న కాళ్వేశ్వరం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మంగళవారం మండలంలోని బీరాసాగర్ వద్ద చేపట్టిన చిన్న కాళేశ్వరం పంప్‌హౌజ్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దాదాపు 45 వేల ఎకరాలకు సాగు నీరందించవచ్చని అన్నారు.ఈ మేరకు పంప్‌హౌజ్‌లోని మూడు మోటార్లు మరమ్మత్తులు జరుగుతున్నాయని అన్నారు.పంప్‌హౌజ్ ద్వారా మంద్రం చెరువు,ఎర్ర చెరువులకు సాగు నీరు సరఫరా చేసి ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములకు నీరందించవ్చని అన్నారు.ఇప్పటి వరకు 65 శాతం పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 35 శాతం పనులను త్వరగా పూర్తి చేసి సాగునీరందించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముందుగా మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో ప్రాజెక్టు పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ యాదగిరి,తిరుపతి రావు,ఏఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తూర్పు డివిజన్‌లో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం




**ప్రజాపక్షం/కాళేశ్వరం :** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ చోటు చేసుకున్న నేపద్యంలో తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలను పోలీసు యంత్రాంగం అప్రమత్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం సరిహద్దు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. తెలంగాణ మహారాష్ట్ర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను నిలిపి విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానితులను విచారించి వివరాలు సేకరించి వదిలేస్తున్నారు. గడ్చిరోలి ఎదురుకాల్పుల్లో నల్గురు కీలక మావోయిస్టులు మృతి చెందడంతో సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో అప్రమత్తం చేశారు. బీరాసాగర్‌లో కార్డన్ సెర్చ్ మండలంలోని బీరాసాగర్ గ్రామంలో మంగళవారం మహాదేవపూర్ సిఐ రాజేశ్వర్ రావు, కాళేశ్వరం ఎస్ఐ భవానీ సేన్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం స్థానికులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచార ఇవ్వాలని, అపరిచిత వ్యక్తులకు ఎవరికీ ఆశ్రయం కల్పించొద్దని, అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇదోలా ఉంబూా గోదావరి తీరరఝ సరిహద్దు గ్రామాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. గోదావరి పరివాహక అటవీ ప్రాంతాలను ప్రత్యేక పోలీసు బలగాలు కూంబింగ్ నిర్వహించి గాలింపు చర్యలు చేపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు



# రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా సారంగపాణి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః హైదరాబాద్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ రజక సమన్వయం సంఘాల సమితి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రజక సంఘాలు కలిసి ఒక సమితిగా ఏర్పడిన తెలంగాణ రజక సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర వైస్ చైర్మన్‌గా తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన వడ్డేపల్లి సారంగపాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ రజక జాతి హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు. రజక జాతి కొన్ని తరాల నుండి అణిచివేతకు గురవుతుందని హక్కులు సాధించేంతవరకు పోరాడతానని అన్నారు. అన్ని రజక సంఘాలు ముందుకు రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ట్యాంక్ బండ్‌పై పెట్టి వచ్చే జయంతి, వర్థంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బస్వరాజ్ శంకర్, బిజెపి రజక సెల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నె సంపత్, సమన్వయ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాపూర్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, రాయపర్తి మాజీ సర్పంచ్ ఎండీ ఉస్మాన్, బీఆర్ఎస్ మండల నాయకులు మల్లెల నర్సింహా మూర్తి బీఆర్ఎస్ పార్టీని వీడి మంగళవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యనాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవిందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్, ఫ్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్, సీనియర్ నాయకులు కోతి వీరన్న, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, కోతి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ పరిశీలించిన తహసీల్దారు రాజ్‌కుమార్



ప్రజాపక్షం/సంగెం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌ను మంగళవారం సంగెం తహసీల్దారు రాజ్‌కుమార్ పరిశీలించారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తహసీల్దారు వెంట ఆర్ఐ బాలాజీ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వనజ, స్వరూప ఉన్నారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం



ప్రజాపక్షం/గజ్వేల్ : వర్గల్ మండల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన బాలరాజ్ గౌడ్ ను మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షులు ఫకీర్ పాషా, సలహాదారు రామచంద్రం గౌడ్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, అర్థం శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/తరిగొప్పుల: సాంకేతికతతో నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అయ్యల శ్వేతరెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మంగళవారం నాడు సామాజిక దురాచారాలు, మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపట్ల పాటల రూపంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గతంలో దొంగతనాలు భౌతికంగా దాడులు చేసి దోచుకునేవారని కానీ నేడు టెక్నాలజీ ఉపయోగించి నేరాలకు పాల్పడుతున్నారని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్, టీం లీడర్ తిప్పర్తి శ్రీనివాసులు, కళాకారులు గద్దర్ సాంబయ్య, గడిపె బాలయ్య, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ఐత ప్రకాష్ రెడ్డిని నియమించినందుకు కృతజ్ఞతగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు రెడ్డి గండ్ల సంఘం ఆధ్వర్యంలో కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి గాండ్ల కులానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గాండ్ల సంఘం పోచిరెడ్డి సంతోష్,జిల్లా అధ్యక్షుడు అయితే కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కామెడీ సుధాకర్ రెడ్డి, కోశాధికారి చల్ల తిరుపతిరెడ్డి, ముఖ్య సలహాదారులు గద్దె పోసిరెడ్డి, రత్నం సమ్మిరెడ్డి, రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పద్మారెడ్డి, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సంతోష్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కాంగ్రెస్ నాయకుడు చల్లూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు ఓనర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా ప్రవీణ్



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః ములుగు జిల్లా కేంద్రంలోని డివిఆర్ గార్డెన్‌లో శ్రీ సమ్మక్క సారక్క కారు ఓనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మేకల సంజీవ ఆధ్వర్యంలో కారు ఓనర్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరై బాదం ప్రవీణ్ హాజరై యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. మీ కష్ట సుఖాలలో తోడుంటు ప్రతి క్షణం మీ తోడు నీడగా ఉంటానని తెలిపారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా వలన జరిగే ప్రతి చిన్న పని కూడా చేస్తానని, తప్పకుండా ప్రతి ఒక్కరు ఎల్లవేళలా ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించి ఏదైనా కూడా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అందరం ఒక కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండి వచ్చిన సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్, ప్రధాన కార్యదర్శి లోకు రాజేష్, కార్యదర్శి ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరీ మాట్ల బద్రి, ముఖ్య సలహాదారులు అఫ్రోజ్‌ఖాన్, మీడియా ఇన్‌చార్జి గుగ్గిళ్ల సుజన్, కమిటీ సభ్యులు బండ సురేష్, రమేష్, కోమల్‌రెడ్డి, అజ్మీర రామ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/అల్లాదుర్గం: అందోల్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పుల్లల్, అల్లాదుర్గం, రేగోడు, మండల మాజీ అధ్యక్షులు, రమేష్, బ్రహ్మం, అరవింద్ రెడ్డితో పాటు మునిపల్లి మండల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బస్వరాజ్, రామకృష్ణ, చౌట్కూర్ నుండి రాజ్ కుమార్, పాటు ఆయా మండలాల నాయకులు రాజశేఖర్ రెడ్డి, నర్సింలు, వివేకవర్ధన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి లు జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ వారికి కండువా కప్పి సాధారణంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఫిషరీష్ చైర్మన్‌ను కలిసిన రాజేష్ ఖన్నా



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా నియామకమైన మెట్టు సాయి కుమార్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగ పుత్ర హౌజింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా నియామకమైన మెట్టు సాయి కుమార్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం టుంగుటూరి రాజేష్ ఖన్నా మాట్లాడుతూ తెలంగాణ గంగపుత్ర సంఘం తరుపున సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మత్స్యకార గంగపుత్రులకు మత్రమే తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్యలో సభ్యత్వం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవాలని మెట్టు సాయి కుమార్‌ను కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/హసన్‌పర్తి: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బల పర్చిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్రోజు మణీంద్రనాథ్, మైనార్టీ నాయకుడు సిరాజ్, చిలువేరు శ్యామ్‌బాబు, శ్రీనునాయక్, గడ్డం రఘుపతి లకు ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 56వ కాంగ్రెస్ నాయకులు దూలం సదానందంగౌడ్, కొంకా హరిబాబు, జనుప సారంగపాణి, భూక్యా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కడియం కావ్య, కడియం శ్రీహరిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/హసన్‌పర్తి: వరంగల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను మంగళవారం 55వ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, జిల్లా రైతు బంధు సభ్యుడు సంగాల విక్టరీ బాబు, యూత్ అధ్యక్షుడు గుంజె సాయికుమార్, చింతల లక్ష్మణ్, పోరెడ్డి శ్రీనివాస్, రాయకంటి సుధాకర్, నాతి సమ్మయ్య, బూర రామరాజు, రామకృష్ణ, గడ్డం భగత్, ఉప్పు రమేష్, మేర్గు రాజు, భీమ్‌నాయక్, రవికుమార్‌లు కలిశారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి



ప్రజాపక్షం/రాయపర్తి : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుబ్బడి తండాలో దుర్గమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యనాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవిందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర లయ చైర్మన్ కృష్ణమాచర్యులు, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఉల్లెంగుల నర్సయ్య,భగవాన్, నర్సింహారెడ్డి, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, కుంట రమేష్, మహమూద్,నీలయ్య, గారె బిక్షపతి, కోతి వీరన్న, మాజీ ఎంపిటీసీ గోవింద్,గుగులోతు విజయ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.,

# ట్రాన్స్‌జెండర్‌ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ప్రభుత్వ పథకాలలో ట్రాన్సజెండర్ లకు ప్రాధాన్యత కల్పించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలకు సహాయపడతామని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఏటూరునా గారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ నాయకత్వంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వ ర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని ట్రాన్స జెండర్ లు వారి యొక్క సమస్యలను మండల కాంగ్రెస్ నాయకులకు తెలియజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ, ట్రాన్సజెండర్ మంగళవారం ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమ స్యలను వినవించుకోవడం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులంత వారి యొక్క పూర్తి సమస్య లను తెలుసుకోవడం జరిగింది. వారికి ఇంటి స్థలాలు లేక అవస్థ లుపడుతున్నారు. ఆసుపత్రులు, హోటల్, థియేటర్, షాపింగ్ కాంప్లెక్స్ లలోకి సమాజం ప్రవే శాన్ని పరోక్షంగా తిరస్కరిస్తూ దుషిస్తున్నారని సమాజంలో గౌరవ పరమైన చట్టాలు, జీవిత భీమా తీసుకరావాలని కోరడమైనది. అదేవిధంగా వారికి ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించే విధంగా మంత్రి సీతక్క ద్రుష్టికి తీసుకెళ్లి వారి యొక్క సమస్యలను పరి ష్కరించాలని తెలిపారు. వారికీ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్య దర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్య దర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్య క్షులు బండారి లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం చెక్ పోస్టును సందర్శించిన సిపి



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చెక్‌పోస్టు ఏర్పా టుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నర్సంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటుచే సిన చెక్‌పోస్టును మంగళవారం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సందర్శించారు. ఈ సందర్బంగా చెక్ పోస్టు ఏర్పాట్లతో పాటు తనిఖీలు నిర్వహించాల్సిన తీరును పోలీసు కమిషనర్ సంబంధిత పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

## కస్తూర్బా పాఠశాల నుండి ఏఎమ్మార్ ఉచిత బస్సు



**ప్రజాపక్షం/మల్హర్:** మండలంలోని మల్లారం, దుబ్బపేట గ్రామాల పరిధిలో ఉన్న కస్తూర్బా, గాంధీ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న బాలికలకు ఉచితంగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఏఎమ్మార్ పిఆర్‌ఓ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌ఓ మాట్లాడారు. బాలికలు మండల కేంద్రమైన తాడిచెర్లలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంతో దూరభారం ఉండ డమే కాకుండా రవాణ సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయుల వినతి మేరకు ఏఎమ్మార్ హెడ్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బస్సును ఏర్పాటు చేసినట్లుగా వారు తెలిపారు.

## మృతి చెందిన చిన్నారి కుటుంబాన్నీకి ప్రభుత్వపరంగా ఆదుకోవాలి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండలం రాజీపేట జాజితాం డలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులకు ఇంటి పైకప్పు రేకులతోపాటు మూడేళ్ల చిన్నారి మాలోత్ సంగీత కూడా ఎగిరిపడి మృతి చెందింది. విషయం తెలుసు కున్న గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ మంగళవారం జాజి తండాకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన చిన్నారి తల్లిదండ్రులు కూలి నాలి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. చిన్నారి సంగీత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారి కుటుం బానికి ప్రభుత్వపరంగా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు శివాజీ నాయక్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ రమేష్, వల్య నాయక్, మహేష్, రాజు, అకేష్,గోపి,పాండు, గేమ్య నాయక్ సూర్య, శీనులు వున్నారు.

## ఘనంగా మల్లు స్వరాజ్యం వర్థంతి వేడుకలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీపీఎం నాయకులు చిట్యాల సోమన్న, సోమ సత్యం ఆద్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య భూమిక పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాసంపల్లి నాగయ్య, వెంకన్న, పెద్దపురం రాజు, మైబు, అబ్బాస్, ఉప్పలయ్య, సారయ్య, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకు కేటాయించాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ మండల మహిళా అధ్యక్షు రాలు సురభి వినోద శంకర్ గౌడ్ అన్నారు. మంగళ వారం ఆమె నర్సాపూర్ లో విలేకరులతో మాట్లాడారు గత 25 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమ యంలో కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసం పార్టీని వీడి ఇతర పార్టీలోకి వెళ్లారని అన్నారు. తను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని ఆమె అన్నారు. తను రుస్తుంపేట ఉమ్మడి గ్రామపంచాయతీకి వార్డు సభ్యులుగా నూత నంగా ఏర్పడిన సీతారాంపూర్ గ్రామ పంచాయతీకి ఉప సర్పంచ్ గా పనిచేశానని అన్నారు. నర్సాపూర్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ జనరల్ అయినందున చైర్మన్ పదవిని తనకు కేటాయించాలని ఆమె కాంగ్రెస్ అధిష్టానానికి మొరపెట్టుకున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మల్హర్:** మల్హర్ మండలంలోని కొండంపేట, కేశరాంపల్లి, నాచారం, మల్లంపల్లి అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాదేవపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక, సూపర్ వైజర్ సరస్వతి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హ్యాండ్ వాష్ మీద తల్లులకు అవగాహన కల్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు, బాలింతలు, పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లలో అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటుచేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో అన్ని పోలింగ్ స్టేష న్లలో ఓటర్లకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని జనగామ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సెక్టోరియల్ అధి కారులతో పార్లమెంట్ ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో పనిచేసిన విధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కూడా విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఈ సమావేశంలో సీఐ మహేందర్‌రెడ్డి, తహశిల్దార్ వెంక టేశం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల, అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణ సమీపం లోని విష్ణు ఫార్మసీ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థుల నిర్వహించారు. అధ్యాపకుల అభివృద్ధి కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా రెడ్డీస్ లేబరేటరీస్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్ జేఎన్టీయూ కెహెచ్ఓ డి డాక్టర్ బి భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయోలాజికల్స్ కు అత్యధిక అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాబోయే 20 సంవత్సరాలలో ఔషధ రంగాల్లో బయోలాజికల్స్ డోసేజ్ ఫామ్స్ కు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుం టుందని అన్నారు. ఫార్మా రంగంలో మహిళలకు ఎక్కు వగా అవకాశాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆన్లైన్లో పాల్గొని బయాలజికల్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ వై ఫర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, కళా శాల హెచ్వోడీలు డాక్టర్ రాజేంద్రప్రసాద్, కే.వనిత, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పహీం, చందన సూర్యం, కళా శాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని ఖిలాషాపూర్ సబ్‌స్టేష న్‌ను టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లా బుక్ రికార్డులను పరిశీలించి విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలున్నాయా అని ఆయన ఆరా తీశారు. వ్యవసా యానికి ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగవద్దని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఆయన వెంట ఎస్ఈ వేణుమాధవ్, డీఈ లక్ష్మి నారాయణ రెడ్డి, ఏడీఈ మనోహర్ రెడ్డి, ఏఈ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పెన్నుల పంపిణీ



**ప్రజాపక్షం/మల్హర్ :** స్వర్గీయ మాజీ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీ।। శే।। దుద్దిళ్ల శ్రీపాద రావు సేవ లను స్మరించుకొని దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయక త్వంలో మండల కేంద్రమైన తాడిచర్ల లో పదవ తర గతి సెంటర్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులకు బూడిద దుర్గా వెంకట్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇందారపు వంశీకృష్ణ పెన్నులను పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో ఇందారపు ప్రమోద్, బందెల వరుణ్ లు ఉన్నారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్ని కల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో అల్లాదుర్గం మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రజలు ఎన్నికల నియమావళి అనుచరించాలని లేనియెడల చర్యలు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఎస్సై మాట్లాడుతూ సామాజిక మధ్యమాలో అనుచిత వ్యాఖ్యలు చేయరాదనీ బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని 50 వేల నగదు కంటే డబ్బును తీసుకువెళ్లకూడదని ప్రతి డబ్బులకు కూడా ఆధారాలు ఉండాలి. ఇష్ట రాజ్యాంగ ఒక్కరికి వ్యక్తిగ తంగా కానీ రాజకీయంగా గాని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే చట్టరీత్య చర్యలు తప్పన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు




**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని గోవిందరావుపేట తహసీల్దారు సృజన్‌కుమార్ అన్నారు. దినపత్రికలో వచ్చిన కథనానికి వివరణ కోరగా ఇసుక తోలుకోవడానికి ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదని, ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎవరైనా అక్రమ రవాణా చేస్తున్నట్లు కనబడితే మాకు తప్పనిసరి సమాచారం అందించగలరని ఇసుక అక్రమ రవాణాపై మండలంలో ఆయా గ్రామాల్లో ఒక అధికారి పర్యవేక్షిస్తున్నారని ఆయన అన్నారు.

## నెక్కొండ ఎంపిడిఓగా ప్రవీణ్‌కుమార్



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ ఎంపిడిఓగా ప్రవీణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నెక్కొండలో పనిచేస్తున్న ఎంపిడిఓ శ్రీనివాసరావు ఖమ్మం ఎస్‌సి కార్పొరేషన్ ఈడిగా వెళ్ళారు. రాష్ట్ర యూనియన్ అధ్యక్షులుగా శ్రీనివాసరావు ఎన్నికైన విషయం విధితమే, బదిలీపై నెక్కొండకు ఎంపిడిఓగా వచ్చిన ప్రవీణ్‌కుమార్ నర్సంపేట మండల పరిషత్ కార్యాలయం సూపరింటిండెంట్‌గా పనిచేస్తూ నెక్కొండ ఇన్‌చార్జి ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు.

## రఘునందన్ రావుతో బిజెపి నాయకులు భేటి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన మనోహరాబాద్ మండల బిజెపి నాయకులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బుల్లెట్ రాజు, నాయకులు కుమ్మరి నాగరాజు, కృష్ణ ముదిరాజ్, శివరామ్ లు హైదరాబాద్ లో దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ గడ్డపై బిజెపి జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తూ భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

## రఘునందన్ రావును కలిసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మెదక్ బిజెపి పార్లమెంట్ మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో నర్సాపూర్ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు బిజెపి పార్టీ తరఫున మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా ఉన్నందున ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని మెదక్ గడ్డపై కాషాయం జెండా ఎగరవేస్తామన్న ధీమా ను వారు వ్యక్తం చేశారు. రఘునందన్ రావు ను కలిసిన వారిలో బిజెపి నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ హత్నూర మండల బిజెపి అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, నర్సాపూర్ మండలం బిజెపి అధ్యక్షులు నీలి నాగేష్, కొల్చారం మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, శివ్వంపేట మండల అధ్యక్షులు రవి, చిలిపిచెడ్ మండల అధ్యక్షులు రాకేష్ తోపాటు నాయకులు పాల్గొన్నారు.

# మరుగున పడిన బోరింగులకు మరమ్మతులు



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** ఎండలు ముదురుతున్న తరుణంలో మండలంలో నీటి ఎద్దడి ఏర్పడడం వలన ఎప్పుడో మూలకు పడ్డ బోరింగ్‌లను అధికారులు ముందుబడి నీటి సమస్యలను తీర్చడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు

**నీటి ఎద్దడితో నిద్రలేచిన అధికారులు**

గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామ గ్రామాన ఇంటింటికి భగీరథ పథకం వలన ప్రతి ఇంటికి నల్లాలు ఏర్పరచడం వలన బోరింగ్ వ్యవస్థను అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన బోరింగులు మరుగున పడిపోయాయి. ముందస్తుగానే నీటిని ఎద్దడిని గ్రహించిన ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండలంలోని గ్రామాలలో ఉన్న బోరింగ్‌లను అధికారులు దగ్గరుండి బాగు చేయించి నీటి ఎద్దడి లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టారు.

**మరుగున పడడానికి అధికారులే కారణం?**

ఫిబ్రవరిలో జరిగిన మేడారం మహా జాతరకు ఎక్కడి నుండో ఎన్నో లక్షల మంది జాతరకు వచ్చేసి దర్శనాలు చేసుకొని వెళ్లే క్రమంలో వారికి నీటి సమస్య రాకూడదని గోవిందరావుపేట మండల పరిధి ప్రారంభం నుండి నార్లాపూర్ మీదుగా మేడారం వెళ్లే రహదారి వెంట ఉన్న బోరింగ్‌లకు మరమ్మత్తులు చేసి అంక్యలు వేస్తే మరమ్మత్తులు చేసారని అర్థం. అల అంకెలు వేసిన బోరింగులు నామ మాత్రం కూడా పని చేయక పోవడం విడ్డూరమని బోరింగులు పనిచేయక పోయినా బిల్లులు చెల్లించేలా ప్రయత్నాలు చేస్తున్న అధికారులు వాటి మరమ్మత్తులు తెలుసుకోకపోగా ఆ బోరింగ్‌లో ఉన్న సామాను కూడా తీసుకొని వెళ్ళడం అధికారులకు తెలియకపోవడం ఆ వివరణ అగిడితే సమాధానం చెప్పకపోవడం విడ్డూరంగా ఉంది. బోరింగ్‌లు చేయకుండా చేసారని ఆ చుట్టు ప్రక్కల నివసిస్తున్న స్థానికులు అంటున్న జాతర సమయంలో బోరింగులకు ప్రెస్సింగ్ చేసే రిపేర్ చేయాల్సిన గుత్తేదారుడు బోరింగ్‌లపై నెంబర్లు వేసి వాటిని బాగు చేయకముందే చేశామని చెప్పి ప్రజాధనం వృధా చేశారని మండలంలో ఉన్నతాధికారులు వాటిని పర్యవేక్షించకపోవడం వలనే తప్పిదాలు జరుగుతున్నాయని అది మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యమే అలా చేయడానికి కారణమని స్థానికులు అనుకుంటున్నారు. ఇకనైనా అధికారులు బోరింగులపై పర్యవేక్షించుకుంటు ఉండేలా ఎల్లప్పుడూ చర్యలు తీసుకుంటే బోరింగ్ వ్యవస్థ అనేది ఇంకొన్ని తరాల పాటు నిలబడుతుందని ప్రజలు అంటున్నారు.

# నాసిరకంగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిసి రోడ్ల పనులు



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** మండలంలోని పస్రా గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ క్రింద రూ.40లక్షలతో కేంద్ర ప్రభుత్వం నుండి సిసి రోడ్ల నిర్మాణం నిమిత్తం ఎనిమిది సిసి రోడ్లు మంజూరు కాగా అట్టి సిసి రోడ్లను గ్రామ పంచాయతీ అధికారులు పనులు నిర్వహించాల్సి ఉండగా కమిషన్లకు కక్కుర్తి పడి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బినామీలకు అప్పజెప్పగా వారు సిసి రోడ్డును నాసిరకంగా పోశారు. వరదల్లో కొట్టుకొచ్చిన నాసిరకం ఇసుకను సిసి రోడ్ల నిర్మాణంలో ఉపయోగించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక ఏఈకి తెలియజేసినప్పటికి కూడా అతను పట్టించుకోలేదు. 12 ఫీట్ల మూడు ఇంచులు పోయాల్సిన సిసి రోడ్డును 12 ఫీట్లు మాత్రమే పోయడం జరిగింది. ఏడు ఇంచుల మందం పోయాల్సిన దానిని 6 ఇంచులు మాత్రమే పోయడం జరిగింది. అంతేకాకుండా రోడ్డు పోసిన తెల్లవారే రోడ్డు మొత్తం పగిలిపోవడం జరిగింది. రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా నీటితో క్యూరింగ్ కొట్టడం చేయలేదు. స్థానిక ప్రజలు ఇట్టి విషయాన్ని నిలదీయగా మీకు ఏమన్నా ఏఈల, డిఈలా అంటూ బినామీ కాంట్రాక్టర్ దుర్భాషలాడుతున్నారు. ఇట్టి విషయంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇట్టి విషయంపై కలెక్టర్‌ను కలిసి మెమోరాండం సమర్పించి విజిలెన్స్ విచారణకు చేపట్టాలని తెలియజేస్తామని గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది. ఇట్టి రోడ్ల విషయంలో నాసిరకంగా పనులు చేపట్టినటువంటి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ ఏఈ, డిఈకి వినతిపత్రం సమర్పిస్తామని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బీరెడ్డి సాంబశివ, పొద్దిల్లా చిట్టిబాబు, తీగల ఆగిరెడ్డి, స్థానికులు ఎర్రవెల్లి రాజు, చలగొండ వెంకన్న, కడారి వెంకటేష్, ఎండి జానీ, చింటు, కొప్పరి ప్రసాద్, షారుఖాన్, ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, బడుగు, బలహీన వర్గాలకు అందించేందుకు పోరాడుతా



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ములుగు జిల్లా జీవంత్‌రావ్‌పల్లిలో పాల్తీయా శ్యామ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి దేవానాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయించడంలోను గిరిజనులకు ఐటిడిఏ పరిధిలో ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం చొరవ తీసుకోవడంలోను ఎంతో మంది గిరిజన యువకులు బిఈడి విద్యను పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లోను ఎస్‌సి వాడల్లో ఎన్నో పాఠశాలలు మూత పడి ఉన్నాయి. వాటిలో ఉపాధ్యాయులను నియమించి మూతపడిన వాటిని తెరిపించడానికి చర్యలు తీసుకోలేని పరిస్థితిలో పాలకులు ఉన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వాడల్లోని ఏకోపాధ్యాయ విద్యా సంస్థలను తెరిపిస్తా పేద వారికి అందించేందుకు బడుగు, బలహీన వర్గాల కోసం పార్లమెంట్‌లో గొంతు వినిపిస్తా నాకు ఓటు వేసి గెలిపించాలని దేవానాయక్ కోరారు. ఇప్పుడు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న వారు గతంలో పార్లమెంట్‌లో అడుగు పెట్టిన వారే వారితో పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదు. నాలాంటి పేదవారిని పార్లమెంట్‌కు పంపిస్తే పేద ప్రజల గొంతుకనై ప్రజలకై పోరాడుతానని, అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పద్మశాలీలు



**ప్రజాపక్షం/నెక్కొండః** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దారు సెంటర్‌లో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి నేతలు సీనియర్ జర్నలిస్టు కుడికాల సుధాకర్ మాట్లాడుతూ గతంలోని ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు ఇచ్చి కొన్ని కమ్యూనిటీలకే సంతృప్తి పరచారని కానీ, ప్రస్తుతం ముఖ్యమంత్రి అన్ని కమిటీలను గుర్తించి వారికి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆశించదగ్గ విషయమని కనుమరుగైపోతున్న కొన్ని కమ్యూనిటీలను గుర్తించడం అభినందనీయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పద్మశాలి నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి నేతలు ముఖ్యమంత్రిని, శాసనసభ్యుడిని, ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కుసుమ చెన్న కేశవులు, ప్రముఖ ఫోటో గ్రాఫ్ కుడికాల రఘు, గుజరాత్ సంపత్, అందే సత్యనారాయణ, రాపాక కట్టయ్య, తేరాల ఉపేందర్, అశోక్, శ్రీను, రాపాక ఐలయ్య, రాజేందర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ములుగు జిల్లా ఏటూరు నాగారం ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో భూములకు రెక్కలు రావడంతో భూముల ధరలు ఆకాశాన్నంటాయి గుంట భూమి లక్షల్లో డిమాండ్ పలుకుతుంది. ఈజీ మణికి అల వాటు పడిన భూ అక్రమణా దారులు, మాఫియాగా ఏర్పాటై, ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, అటవీ భూములు, పడవ పడ్డ భూములు, ఆఖరికి రోడ్లు కూడా వదిలిపెట్టకుండా భూ కబ్జాదారులు రెచ్చిపోతూ రాత్రికి రాత్రే భూములపై కన్నేసినచోట అక్ర మంగా రేకుల షెడ్లను ఏర్పాటు చేస్తూ భూ కబ్జాలకు పాల్పడు తున్నారు. భూకబ్జాదారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆకుల వారి ఘన పురం వలస శీను ఇంటి పక్కన ఉన్న రోడ్డును కబ్జాదా రులు ఆక్రమణ చేసి అక్రమంగా రేకుల షెడ్డు నిర్మిం చారు. ఇట్టి భూ అక్రమానదారులపై గ్రామస్తులు అధి కారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రేకుల షెడ్డును అధికారులు తొలగించారు. ఈ మధ్యకా లంలో ఇట్టి రోడ్డుకి సిసి రోడ్డు మంజూరు అయింది. కొంత మేరకు గత కొన్ని రోజుల క్రితం కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. 50 మీటర్ల రోడ్డు పని పూర్త యింది. ఇట్టి స్థలం మాది అంటూ భూమాఫియా కబ్జాదా రులు, నకిలీ పత్రాలు సృష్టించి, రోడ్డు నిర్మాణం జరగ



కుండా అడ్డుపడుతున్నారు.జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఏజెన్సీ గ్రామీణ ప్రాంతా లలో భూ కబ్జాలను నిర్మూలించడం కోసం కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు నాయకులు కోరుతున్నారు.

## ఎన్నికల నియామావళి ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమా వళి ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు ఎస్ఐ సాయి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ 2024 ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియ మావళిని పాటించాలని పేర్కొన్నారు. రూ. 50వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణం చేస్తే రశీదులు వెంటపెట్టుకోవాలని సూచిం చారు. లేదంటే ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## చెట్టుకొమ్మ విరిగి విద్యార్థి మృతి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా కోలుగూ రులో మంగళవారం సాయంత్రం తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మన్నె సత్తయ్య, రేణుక దంపతుల రెండవ కుమారుడు మన్నె వెంకటేష్ (15) అలియాస్ చింటూ పదవ తరగతి పరీక్షలు వ్రాసి ఇంటికి వచ్చాడు. అనంతరం తల్లిదండ్రులను కలిసేందుకు పొలం వద్దకు వెళ్ళగా, ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో చెట్టు కొమ్మ విరిగి విద్యార్థి వెంకటేష్ పై పడింది. దీంతో ఆయన అపస్మారక స్థితికి చేరుకొని తీవ్ర గాయాలకు గురికాగా, ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నేలకొనగా, అక్కడికి చేరిన ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఆస్తులను కాపాడుకునేందుకే బీజేపిలో బీబీ పాటిల్ చేరాడని,పదేళ్లలో అభివృద్ధి చేసింది ఏమీలే దని. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని, జహీరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి గాలి అనిల్ కుమార్ పెద్ద శంకరం పేటలో కార్యకర్తల సమావేశంలో అన్నారు. ఆయన కార్యకర్తల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీబీ పాటిల్ పది సంవ త్సరాలలో ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. తన అధికా రాన్ని అడ్డు పెట్టుకుని కంగ్టి మండలంలోని పేద రైతుల భూము లను స్వాదీనం చేసుకున్నారన్నారు. తప్పుడు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చారన్నారు. రూ. 15 వేలకు రైతు బంధు పంచు తామన్న రేవంత్ రెడ్డి నాలుగెకరాల రైతులకు కూడ డబ్బులు చెల్లిం చలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ స్కీములనే తమవిగా కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, కేసీఆర్ ఇచ్చిన జాబ్ నోటీపికేషన్లను కూడా తనవిగా చెప్పుకుంటున్నారు. తనకు అవకాశం ఇస్తే నారాయణ ఖేడ్ ప్రాంతంలో యువతకు ఉపాది కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు తనను ఆశీర్వదించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వం పేట మండల కేంద్రంలో నిర్మి తమై, ప్రతినిత్యం భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తూ, తనను నమ్మిన భక్తుల ప్రతిభంధకాలబు తొలగి స్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి మంగళ వారం మహాపూజలు నిర్వహిం చడం జరిగినది. ట్రస్ట్ సభ్యులు, శ్రీగురుపీఠం పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, శాస్త్రల పురుషోత్తం శర్మ, దర్శనం వెంకన్న శర్మ, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

## ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నూతన కమిటీల ఎన్నిక

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలం ములుకనూరులోని ఎస్ఆర్‌కె పాఠ శాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పి ఎస్), మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) అనుబంధ సంఘాల సమావేశం జరిగింది. మంగళవారం ఎంఆర్ పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంఛార్జీ మాట్ల వెంక టస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ హనుమకొండ జిల్లా అధ్య క్షులు గద్దల కుమార్ మాదిగ, ఎంఎస్‌పి అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ హజరైయ్యారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ ఎస్‌సి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. సుప్రీంకో ర్టులో వర్గీకరణ అంశంపై వాదనలు జరిగాయని త్వర లోనే ఎస్‌సి వర్గీకరణ జరుగుతుందని ఆశాభావం



వ్యక్తంచేసారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాలు గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల నిర్మాణం చేసి మరో యుద్ధానికి సిద్ధంకావాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారన్నారు. కమిటీల నిర్మా ణంలో భాగంగా భీమదేవరపల్లి మండల కమిటీలు ఎన్నుకున్నామన్నారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్య క్షుడు నక్క సునీల్, ఎంఎస్‌పి మండల శాఖ అధ్యక్షుడు పార్నందుల సురేష్ ఎన్నికైయ్యారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై తహసీల్దార్ సీరియస్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలం వంగర శివారులోని రాంనగర్ వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు పిర్యాదు చేసారు. గతం లోనే మట్టి అక్రమ తవ్వకాలపై పిర్యాదు చేసిన పట్టించు కోలేదని మంగళవారం మరోసారి బిజెపి నాయకులు రెవెన్యూ అధికారులను కలిసారు. కాగా ఈ అంశంపై తహసీల్దార్ మైనింగ్ అధికారులు, వంగర పోలీసులు చర్యలు తీసుకునేందుకు లేఖలు పంపించాలని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజుకు అదేశాలు జారీ చేసారు. ఈ సంద ర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లా డుతూ ధరణి కన్‌స్ట్రక్షన్ పేరుతో మండలంలో అనుమ తులు లేకుండా మట్టి వ్యాపారం చేస్తున్న అడ్డుకట్ట వేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. తప్ప కుండా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారన్నారు. కొంతమంది అక్రమ మార్గంలో మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ప్రధాన రహదారుల వెంట అక్రమ రవాణా జరుగుతున్న అధికా రులు ఎందుకు పట్టించుకోవడంలేదో అర్థం కావడం లేదన్నారు. అక్రమ వ్యాపారాలకు చెక్ పడే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.

## పదవ తరగతి పరీక్షలలో ఆరుగురు గైర్హాజరు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పదవ తరగతి పరీక్షలలో రెండవ రోజు మొత్తం ఆరు మంది గైర్హాజరయ్యారని డీఈవో రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ బాషా పరీక్షలో జిల్లాలో రెగ్యు లర్ విద్యార్థులు 6698 మంది విద్యార్థులకు గాను 6692 మంది హాజరయ్యారని, 6 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని 99.91 శాతం హాజరుశాతం నమో దైందని పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను, జనగామలోని ఎ, బి, ధర్మకంచ ఉన్నత పాఠశాల కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు విజయ లక్ష్మి బాయి, తదితరులు పరీక్ష కేంద్రాలను



సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తనిఖీ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరి గిందన్నారు. డీఈవో 8 కేంద్రాలను సందర్శించగా మొత్తం 31 కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. డీఈవో వెంట ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవి కుమార్ ఉన్నారు.

## గిరిజనేతరుల కబంద హస్తాల్లో ఐటిడిప

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** గిరిజనేత రుల కబంద హస్తాల్లో ఐటిడిఏఏ ఏటూరునాగారం బందీ అయ్యిందని జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటిడిఏను సోమవారం సందర్శించగా ఐటిడిఏలో గిరిజనుల క న్నా గిరిజనేతర కాంట్రాక్టర్లు, గిరిజనేతర వ్యక్తులే ఎక్కువగా అధికారుల వద్ద దర్శన మిస్తున్నారన్నారు. ఒక అటానామస్, రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్ ద్వారా గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్ప డిన సంస్థలో గిరిజనేతరులు దర్శనమివ్వడం చాలా విడ్డూరంగా కనిపిస్తుందని, దీనిని చూస్తే గిరిజనుల కోసం ఏర్పడిన ఒక అటానామస్ సంస్థను గిరిజనేతరులు కబ్జా చేయడమే అవుతుందని ఆరో పించారు. గిరిజనేతరులు అక్ర మంగా చొరబడి బినామీల



పేరుతో లాబీయింగ్‌లు, కాంట్రాక్టు పనులు చేసు కుంటు ఐటిడిఏ ద్వారా లక్షాధికారులు, కోటీశ్వరులు అవుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిఎ స్‌పి జిల్లా అధ్యక్షులు రేగ గణేష్, జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ పూనెం ప్రతాప్, వెంకటకృష్ణ, చింత మోహన్, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

## అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా కలె క్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమా ర్‌తో కలిసి కలెక్టర్ జిల్లా స్థాయి బ్యాంకర్లతో సమా వేశం నిర్వహించారు. నాయకులు సమావేశాలు నిర్వహించాలన్నా, తదితర అంశాలపై సువిద పోర్టల్‌లో అనుమతి పొందాలన్నారు. ఈ సమావే శంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఎల్డీం శ్రీధర్, సూపరిండెంట్ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు, ప్రింటర్ యజమానులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోలు, ఎంపీవోలు యాక్షన్‌ప్లాన్ రూపొందించాలి

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** ప్రతి మంగళ వారం, బుధవారం గ్రామ పంచాయితి సెక్రటరీ తప్పనిసరిగా అంగ న్వాడి కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యా లయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ఎంపీడీ వోలు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈనెల 24 వరకు 100శాతం వసూళ్లు పూర్త వ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే శంలో డీపీవో రంగాచారి, జెడ్పీ సీఈవో అనిల్‌కు మార్, డీడబ్ల్యూవో జయంతి, డీఆర్డీవో మొగు లప్ప, అన్ని మండలాలఎంపీడీవోలు, ఎంపీ వోలు,పాల్గొన్నారు.



## చట్టసభల్లో బీసీల వాటా తేల్చాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** చట్టసభలలో బీసీల వాటా సాధన కోసం చేపట్టిన పాదయాత్ర బృందం మంగళవారం మండల కేంద్రానికి చేరుకోగా బీఆ ర్ఎస్ పార్టీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు మద్దతు తెలుపడం జరి గింది. మహబూబ్ నగర్ జిల్లా మీర్గోన్పల్లి నుండి మండలంలోని ఖిలాషాపురం గ్రామం వరకు సుమారు 400 కి.మీ.ల పాదయాత్రకు ఆల్‌ఇం డియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్‌లు సారథ్యం వహించారు. పాదయాత్రలో ఆల్‌ఇం డియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ, ఎర్ర శ్రీహరిగౌడ్, లింగమూర్తి, అరుణ, విమల, పాల్గొన్నారు.

## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి సమస్య వేధిస్తున్న పట్టించుకోవల సిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టింపు లేదని ఆయా గ్రామాల ఎంపిటిసిలు మిషన్ భగీ రథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగ ళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమై నీటి సమస్య తీవ్ర రూపం దాలుస్తున్న పైప్ లైన్ రిపేరు పేరుతో మిషన్ భగీ రథ అధికారులు సాకులు చూపెడుతూ చేతులు దులుపుకుంటున్నారని ఇలా అయితే ఎలా అని ప్రజాసమస్యలు వీరికి గుర్తుకు రావా ప్రశ్నించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్, తాసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో శంకర్, వైద్యాధికారి సారిక, ఎం పి ఓ సయ్యద్, ఎంపీటీసీలు, ఆ శాఖల అధికారులు పాల్గొన్నారు

## చిరుధాన్యాలపై గర్భిణీలు అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** అంగన్వాడి కేంద్రాల ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు తప్పకుండ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షే మాదికారి బ్రహ్మాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శివ్వంపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ్ పక్వాడ, గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమానికి సీడీపీఓ హేమభార్గవితో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శివ్వంపేట అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల కోసం అంగన్వాడీ టీచర్లు తయారుచేసిన ప్రీ స్కూల్ మెటీరియల్ ను పరిశీలించిన డీడబ్ల్యూఓ బ్రాహ్మజీ టీచర్లు కృష్ణవేణి, నవీనను అభినందించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైసర్లు వసుమతి, సంతోష, పాల్గొన్నారు.

## పట్టణానికి చేరుకున్న సద్గురు మహదేవ్ స్వామిజీ పాదయాత్ర



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుకా ఆచార్య జయంతి సంధర్భంగా సద్గురు మహదేవ్ స్వామిజీ ఆధ్వర్యంలో చేపట్టిన పాద యాత్ర సిద్దిపేటకు చేరుతుందని పట్టణ అధ్యక్షులు నరుకుల్ల శివప్ప తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా గుడిమెట్ నుండి యాదాద్రి జిల్లా కొలనుపాక వరకు కొనసాగే మహ పాదయాత్ర సిద్దిపేటకు చేరుకోవడంతో వీర శైవ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో కోటి లింగాల దేవస్థానంలో వారికి అనప్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్గురు మహదేవ్ స్వామిజీ ప్రవచనాలు సిద్దాంత శికామణి గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రశాంత్,పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళి అమలులో గ్రీవెన్స్ కమిటీ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు 2024 ఎన్నికల నియమాళి అమలులో భాగంగా గ్రీవెన్స్ కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అదికారి ,జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల తనిఖీలలో పట్టుబడిన నగదును విడిపించుకోవాడానికి ఈ గ్రీవెన్స్ కమిటీనీ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. 50 వేల రూపాయలకు పైగా నగదు తీసుకు వెళ్లేటప్పుడు సంబందిత ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. తనిఖీలలో పది లక్షలకు పైగా పట్టుబడితే ఐటి శాఖకు సమాచారం అందిస్తామని తెలిపారు.

## రోగులకు, అర్హులైన వ్యక్తులకు సేవ చెయ్యడంలోనే సంతృప్తి



**ప్రజాపక్షం/జహీరాబాద్:** ప్రముఖ సామాజిక సేవ కులు, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖిజర్ యఫై జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఖిజర్ యఫై అభిమానులు, శ్రేయోభిలాషులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖిజర్ యఫై అభిమానులు మాట్లాడుతూ ప్రజలకు నిస్వర్థంగా సేవలు అందిస్తూ నిరుపేదలకు సేవలు అందిస్తూ ముందుకు వెళుతూ రోజురోజుకు పేరు ప్రఖ్యాతలు సాదించుకుంటున్నారని, భవిషత్తులో ఖిజర్ యఫై మరిన్ని సేవలు అందించి ప్రజాభిమానం పొందాలని, దేవుడి దాయవల్ల వారు మరింత ఎత్తుకు ఎదగి, ఆర్థికంగా, ఆయుష్న ఆరోగ్యాలతో సుఖ సంతోషలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు విజయ్ రాథోడ్, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ మహేబూబ్, అబ్దుల్లా సిద్దిఖీ, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# పట్టా చేసేందుకు సిద్ధమైన నకిలీ పట్టాదారులు

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** మండలంలో చర్చనీయంశంగా మారిన డబ్బులు ఇవ్వకుండా పట్టా చేసుకోన్న భూ కబ్జా పట్టాదారుల బాగోతం రోజుకో మలుపు తిరగడంతో తిరిగి పట్టా చేసేందుకు సిద్ధమైన నకిలీ పట్టాదారులు . గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని శనిగరం శివారులో నల్లబెల్లి గ్రామానికి చెందిన సాధం ఐలుకొమురుకు వారసత్వంగా 2018లో రెవేన్యూ అధికారులు 37 గుంటలకు గాను సర్వే నంబర్ 303 /ఎ/3లో 20 గుంటలు ,305 /ఎ/2 లో 17 గుంటలకు పట్టాదారు పాసు పుస్తకం టి 2207010664 ఖాత నంబరు 807 గల పట్టా పొంది ఉన్నాడు . పట్టాదారుడైన సాధం ఐలుకొమురు సోదరుడై సాధం కుమారస్వామి భార్య మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథ కాకుడదనే ఉద్ధేశ్యంతో నల్లబెల్లి గ్రామ పంచాయతిలో 2020 జూన్ మాసంలో ఐలుకొమురుకు చెందిన భూమి ముగ్గురు పిల్లలకు చెందెటట్లు గ్రామ సర్పంచు సమక్షంలో ఐలుకొమురుతో పాటు తల్లి సాధం లచ్చమ్మలు కాగితం రాసి ఇచ్చినారని ప్రచారం సాగిందని తెలిపారు . కానీ భూమిపై కన్నెసిన నల్లబెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులైన చింతకింది శ్రీహరి ,వైనాల వీరస్వామి దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గోపగాని కుమారస్వామిలు ముగ్గురు కలిసి మూడు బాగాలుగా ఏలాంటి కొనుగోలు పత్రాలు లేకుండనే రేవెన్యూ కార్యాలయంలో పట్టాలు చేసుకున్నారు . సర్వే నంబర్ 303/ఎ/3 లో గోపగాని కుమారస్వామి 12 గుంటలు ,వైనాల వీరస్వామి 8 గుంటల భూమి ,సర్వే నంబరు 305/ఎ/2 లో చింతకింది శ్రీహరి 10.50 గుంటల భూమిని వారి పేర్లపై పట్టాలు చేసుకున్నారు . పట్టాలు చేసుకున్న సంగతీ తెలుసుకున్న తల్లిలేని ముగ్గురు పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుమీదకు రావడంతో అసలు విషయం మండలంలో చర్చనీయంశంగా మారిందంటున్నారు . అప్పటికే నకిలీ పట్టాదారులు కొంత మందికి పట్టాలు (రిజిష్ట్రేషన్లు) చేసి సొమ్ము చేసుకోని చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు వాపోయారు . భూ కబ్జాల భాగోతంపై అధికారులు విచారణ చేపట్టడంతో అక్రమంగా పట్టాలు చేసుకున్న ముగ్గురు వ్యక్తులు చింతకింది శ్రీహరి ,వైనాల వీరస్వామి ,గోపగాని కుమారస్వామి అధికారుల ముందు అప్రూవల్‌గా మారి ఐలుకొమురు భూమిని ఏలాంటి డబ్బులు ఇవ్వకుండానే పట్టా చేసుకున్నామని ఒప్పుకొని తిరిగి పట్టా చేస్తామని ఒప్పుకున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం సాగుతుంది . అక్రమంగా పట్టా చేసుకున్న ముగ్గురు వ్యక్తులు చింతకింది శ్రీహరి ,వైనాల వీరస్వామి ,గోపగాని కుమారస్వామిల నుండి మరి కొంత మంది పట్టాలు (రిజిష్ట్రేషన్లు) చేసుకున్న వారి దస్తావేజులు ఏలా చెల్లుబాటు అవుతాయని పలువురు చర్చించుకుంటున్నారు.



## హెచ్‌పి బంక్ ప్రారంభించిన ఎమ్మేల్యే



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండల కేంద్రంలో నూతనంగా ఎర్పటు చేసిన వాయుపుత్ర ఫిల్లింగ్ స్టేషన్ ను భూపాలపల్లి ఎమ్మేల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో వాయుపుత్ర ఫిల్లింగ్ స్టేషన్ పిట్రోల్,డిజిల్ బంక్ ఏర్పటు చేసిన యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు.వాహనదారులకు మేరుగైన పిట్రోల్ డిజిల్ అందిచాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,వాయుపుత్ర ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఎలబోయిన రాజేందర్,రేణుకుంట్ల శ్రీధర్,ఒడ్నల మహేందర్,రావికంటి రంజిత్,తోట మహేందర్,కాంగ్రెస్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పి రెడ్డి కృష్ణరెడ్డి,కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు కత్తి సంపత్‌గౌడ్,తోట గట్టయ్య,శాస్త్రాల కిరణ్,బోల్లికొండ రాజయ్య,నాపెంల్లి వీరేషం,ఎంపిటిసిలు ఆది రఘు సునిత,గంధం సారయ్య,రవి,మాజీ సర్పంచ్‌లు,నాయకులు తదితరులు పాల్గోన్నారు..

## ఎగిరిపడ్డ రేకులు, తడిసిన కలప

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో నిన్నటి రాత్రి కురిసిన వడగాళ్లవాన కు శ్రీ సాయి ఫుడ్ ఫర్నిచర్ వర్క్ షాపు యొక్క రేకులు గాలికి ఎగిరి పక్కనే ఉన్న పంట పొలంలోకి ఎగిరిపడ్డాయి. వివరాల్లోకి వెళితే నందగోకులం గ్రామానికి చెందిన వడ్ల నరసింహులు నస్కల్ గ్రామంలో పెట్రోల్ పంపు సమీపంలో రేకుల షెడ్డుతో నిర్మాణం చేసుకొని ఇళ్లకు కావాల్సిన కిటికీలు డోర్లు వివిధ ఫర్నిచర్ సంబంధించిన పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాలక్రమేనా సోమవారం కురిసిన బీభత్సమైన గాలివానకు తన ఉపాధికి నిలయమైన రేకుల షెడ్డు మొత్తం రేకులు గాలిలో ఎగిరి పోయి పక్కనే ఉన్న పంట పొలాల్లో పడ్డాయని, షాప్ లో ఉన్న కలప మెటీరియల్ వానకు తడిసి పోయినాయి. గాలి వాన చేసిన బీభత్సవానికి తనకున్న ఈ ఉపాధి కోల్పోయానని దాదాపు 45 నుంచి 50 వేల రూపాయల నష్టం వాటిల్లిందని మళ్లీ నిర్మాణం చేసుకోవాలంటే మరొక 50 వేల రూపాయలు ఖర్చు అవుతుందని గుండెలు బాగున్నాడు. ఈ అకాల వర్షానికి తన ఉపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



## మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తా



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలంలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేస్తానని నూతనంగా నియామకమైన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి అన్నారు. బీజేపీ మండల పార్టీ నూతన అధ్యక్షులుగా పిల్లుట్ల సర్పంచ్ పెద్దపులి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మెదక్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పెద్దపులి రవిని మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మృధుస్వభావి, అందరిని కలుపు కొనిపోయే పెద్దపులి రవి ఆధ్వర్యంలో శివ్వంపేట మండలంలో బీజేపీ పార్టీ మరింతగా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపులి రవి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బీజేపీ పార్టీని విస్తరించి మంచి ఓటు బ్యాంకును సంపాదిస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి నాగరాజు, కొత్తపేట ఉపసర్పంచ్ బొల్లు లచ్చయ్య, బీజేపీ మండల సీనియర్ నాయకులు అశోక్ సాధుల, నారాయణగారి వినోద్, గూడూరు బల్కంపేట భాస్కర్, గుల్లయ్యగారి సుదర్శన్, బాసంపల్లి శ్రీధర్ గౌడ్, కామారం కిషోర్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకలి బిక్షపతి, పొంబండ దుబ్బ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో గాంధీ విగ్రహం ధ్వసం చేసిన యువకులు



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట అర్బన్ మండల బక్రిచేప్యాల గ్రామంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్దనున్న మహాత్మ గాంధీ విగ్రాహాన్ని గత నెల 25న ధ్వంసం చేసిన ఘటనలో పోలీసులు దర్యాప్తు చేసి మంగళవారం ముగ్గురు నిందితులను పట్టుకొని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిందితులు మాండవ రాజు శ్రీకాంత్ (23),జక్కుల రాజు (24),మోదుదుల రాజశేఖర్ (22)లు మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు. అదే క్రమంలో 25 ఫిబ్రవరి 2024న అర్ధరాత్రి మద్యం సేవించి ఘటనకు పాల్పడగా అనుమానంతో నిందితులను అదుపులోకి తీసుకోని విచారించగా నేరం అంగికరించినట్లు 3 టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

## పట్టణానికి చేరుకున్న సద్గురు మహదేవ్ స్వామిజీ పాదయాత్ర

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుకా ఆచార్య జయంతి సంధర్భంగా సద్గురు మహదేవ్ స్వామిజీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సిద్దిపేటకు చేరుతుందని పట్టణ అధ్యక్షులు నరుకుల్ల శివప్ప తెలిపారు. సద్గురు మహదేవ్ స్వామిజీ ప్రవచనాలు సిద్దాంత శికామణి గురించి వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు యాదగిరి, పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో బార్డర్ క్రైమ్ మీటింగ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** జహీరాబాద్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో బార్డర్ క్రైమ్ సమావేశం జరిగింది. ఈ సరిహద్దు సమావేశంలో మూడు రాష్ట్రాలకు చెందిన పోలీస్ బాస్‌లు పాల్గొన్నారు. కే రామోహ్మన్ రెడ్డి, జహీరాబాద్ డిఎస్పీ, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన బీదర్, ఓస్మాన్‌బాద్ లింబోళికి చెందిన డీఎస్పీలు ,సిఐలు, ఎస్ఐలు, పాల్గోన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకొనవలసిన జాగ్రత్తలు , ఇతర అంశాలపై చర్చించారు. ఈ క్రైమ్ మీటింగ్ కు సంగారెడ్డి జిల్లా అదనపు సూపరింటెండెంట్ సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరై సూచనలు చేశారు